

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...


ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం,24 డిశంబర్ 2025

8 పేజీలు


## టీడీపీని మరింత పటిష్ట పరచటమే ధ్యేయంగా కృషి

- ఏలూరు సమస్యలు పరిష్కరించాలి
- సీఎం చంద్రబాబుని కలిసిన ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షులు బడేటి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు నియోజకవర్గం సమస్యలు పరిష్కరించాలని, జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుబడేటి రాధాకృష్ణయ్య(చంటి) మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపారు. ఏలూరులోని సమస్యలపై వినత పత్రంఅందజేశారు.రాజధాని సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం చంద్రబాబు నాయుడుని కలిసిన చంటి పలుప్రజాసమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా ఏలూరు నియోజకవర్గంలో ఖాళీ స్థలాలకు పన్నులు అధికంగా అందిస్తున్నారని దీనివలనస్థల యజమానులు ఇబ్బంది పడుతున్నారని ఇళ్లకు సంబంధించి పన్నులు తక్కువగా ఉండటం, ఖాళీ స్థలాలకు పన్నులు పన్నులు ఎక్కువగా ఉండటం ఇబ్బందికరంగా మారిందని ఇంటికి విధించిన మాదిరిగానే ఖాళీస్థలాలకు తక్కువగా పన్నులు విధించాలని, దీని వలన స్థల యజమానులు టాక్సులు కట్టేందుకు ముందుకువస్తారని, రెవెన్యూ కూడా పెరుగుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. ఏలూరు అర్బన్ డెవలప్మెంట్

- తరువాయి 2లో..

## ఎరువుల కొరత ఎదురైతే అధికారులపై చర్యలు

- వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి టెలి కాన్ఫరెన్స్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఎరువులు, విత్తనాలు సరఫరా,పంపిణీ ,నాణ్యత అంశాలపై వ్యవసాయ,అనుబంధ రంగాలశాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయాధికారులు వారి పరిధిలో రైతులు,సాగు విస్తీర్ణం,పనులకు కావలసిన ఎరువులుతదితర అంశాలపై పూర్తిస్థాయి లో అవగాహన కలిగిఉండాలని, ప్రస్తుత వ్యవసాయ సీజన్లో జిల్లాలోని రైతులకుఎటువంటి ఎరువుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల న్నారు.రానున్న10రోజులకు అవసరమైన ఎరువులను నిల్వ ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎరువుల కొరత ఎదురైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటాననికలెక్టర్ హెచ్చరించారు. రైతులకు అందించే ఎరువులు,

- తరువాయి 2లో..

## ప్రమాదంలో చేతులు కోల్పోయిన మహిళకు మంత్రి సుభాష్ రూ.20 వేలు వితరణ



**ఏలూరు,మేజర్‌స్యూస్ :** రైలు ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే ఏలూరు జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రికి ఏలూరు సుంకరవారి తోటకు చెందిన

- తరువాయి 2లో..







## జాతరే..జాతర!

- ఏలూరులో పలు చోట్ల జనమే... జనం
- కొలువుదీరిన అమ్మవార్లు - మేడల వద్ద నిత్య పూజలు
- నిత్యం వీధుల్లో సారెలతో వేలాది మంది
- వచ్చే నెలాఖరుకు సాగనంపుతారు - పెళ్లిళ్లు,పేరంటాలు బంద్

**ఏలూరు,సూర్యప్రతినిధి :** ఏలూరు భక్తిపారవశ్యంతో మునిగి తేలుతోంది. దశాబ్దాలకాలంగా ఏలూరులో జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కూడా గంగాలమ్మ జాతరకు నడుం కట్టారు. ఏకబిగిన దసరా వెళ్ళిన తర్వాత అమ్మవార్ల జాతరకు వీలుగా రాటా పోతారు. వచ్చే ఏడాది జనవరి నెలాఖరుకు, ఫిబ్రవరి రెండో తేదీతో ఈ జాతర ముగియనుంది. పురాతన సాంప్రదాయాలుకు అనుగుణంగా ఏలూరు వీధుల్లో వేలాది భక్తులు ప్రతిరోజు గంగానమ్మ, మహాలక్ష్మమ్మ, వినుకొండ అంకమ్మ, పోతురాజు బాబులను దర్శించుకునిమొక్కులు తీర్చుకున్నారు. వాస్తవానికి ఏలూరులో జరిగే జాతరకు ఒక ప్రత్యేకత ఉంది. గంగానమ్మ జాతర జరిగే రోజుల్లో మరే ఇతర పూజలు గాని,

- తరువాయి 2లో..

## గోడను మోటారు సైకిల్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి







- పోస్టుమార్టం కోసం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాల తరలింపు

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మితిమీరిన వేగంతో వాహనాన్ని నడిపి ప్రమాదంలో ముగ్గురునిమృత్యువు కబాలించింది. చేతికి అందిన కొడుకు ప్రమాదంలో దుర్మరణం కావడంతో ఆ కుటుంబాల్లో విషాదం నెలకొంది. పెనుమంట్ర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుమంట్ర మండలం పొలమూరులోని సోమవారం అర్ధరాత్రి మితిమీరిన వేగంతో వాహనం నడుపుతూ సిమెంట్ గోడను ఢీకొని ముగ్గురు యువకులు దుర్మరణం పాలయ్యారు.పొలమూరు లూధరన్ చర్చి వద్ద నిర్వహించిన యూత్ క్రిస్మస్ కు వచ్చిన స్నేహితుని ఇంటి వద్ద దించేందుకు జూక్ బైక్ పై వెళుతుండగా మార్గ మధ్యలో అదుపుతప్పి బస్టాండ్ సమీపంలో కూరగాయల దుకాణం నుండిదూసుకుని వెళ్లిగోడనుఢీకొని సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ప్రమాదంలో ఏలేటి రాజు(19), ఏలేటి అంజిబాబు (22),కోళ్లసత్యనారాయణ(21)మృతిచెందారు.

ఈ సంఘటనపై పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్ సంఘటన స్థలానికి పరిశీలించి ,కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**- పొలమూరులో విషాద ఛాయలు -** వేగంగా బైక్ నడుపుతూ గోడను ఢీకొన్న ప్రమాదంలో పొలమూరు కి చెందిన ఏలేటి అంజి బాబు, ఏలేటి రాజు, కోళ్ల సత్యనారాయణ మృతి చెందడంతో పొలమూరులో విషాద ఛాయిదాలనుకున్నాయి. ఏలేటి అంజి బాబుకు

- తరువాయి 2లో..

## 28న పెదమైనవానిలంకకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రాక

- ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్‌స్యూస్ :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దత్తత గ్రామమైన మొగల్తూరు మండలం పెద్దమైనవానిలంక గ్రామాన్ని ఈనెల 28వ తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సందర్శించి పలు అభివృద్ధి, సంక్షేమ,

- తరువాయి 2లో..

### 28న పెదమైనవానిలంకకు

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రాక

**మొదటిపేజి తరువాయి**

ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. మంగళవారం భీమవరం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో సమావేశమై కేంద్రమంత్రి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి పేరాల మోహన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కేంద్రమంత్రి పర్యటనను వివరిస్తూ తొలుత28వ తేదీన మనకిబాత్ కార్యక్రమం ద్వారా విద్యార్థులు,ప్రజలతో ముఖాముఖిలో పాల్గొంటారు. కవిటంలో నిర్మించిన దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం, అనంతరం పెద్దమైన వానిలంక వద్ద సముద్రపు కోతకు గురి అవుతున్న ప్రాంతానికి సిఎస్ఆర్ నిధులు రూ.13.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సముద్రపు కోత అడ్డుకట్ట పనులను పరిశీలించనున్నారని, సియోన్ట్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ సమకూర్చిన సి ఎస్ ఆర్ నిధులుతో డిజిటల్ భవన్ నందు ఏర్పాటుచేసిన డ్రోన్, ఏఐ నైపుణ్య శిక్షణ తరగతుల ప్రారంభం, వికసిత్ భారత్.. డిజిటల్ ఇండియా కాన్సెప్ట్ తో జిల్లాలోని 244 పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న పెయింటింగ్ పోటీలలో ఎంపికైన ఫైనల్ విజేతలకు డిజిటల్ భవన్ నందు డిసెంబర్ 28న నిర్వహిస్తున్న పోటీలను పరిశీలించి గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం, వందేమాతరం పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు. అనంతరం పేరుపాలెంలో దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, కేంద్రమంత్రి వ్యక్తిగత కార్యదర్శి పేరాల మోహన్, జిల్లా అధికారులు వ్యవసాయ శాఖ, డిఆర్డిఏ, డ్వామా, డిఎం అండ్ హెచ్ ఓ, డీఎస్ఓ, డిఈఓ, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్, ఎల్ డి ఎం, కమర్షియల్ టాక్స్, విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్, ఫిషరీస్,డిఎల్డి ఓ, టూరిజం, మొగల్తూరు, నరసాపురం, పోడూరు తహసిల్దార్లు, పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులపై అవగాహన ర్యాలీ

**- డిసెంబర్ 24 ఎస్కేవిటి పాఠశాల ఆవరణలో**
**జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ముగింపు సభ**
**- జిల్లా పౌర సరఫరాల అధికారి వి.పార్వతి**

**రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ :** వినియోగదారుల్లో హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడంలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎస్కేవీటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నుంచి గంధం గనిరాజు సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పౌర సరఫరాల అధికారి వి. పార్వతి ర్యాలీని ప్రారంభించి వినియోగదారులతో ప్రమాణం చేయించారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూ, వినియోగ దారుల రక్షణ చట్టం-2019 ద్వారా కల్పించిన హక్కులను ప్రతి వినియోగదారుడుతెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్రమ వ్యాపార విధానాలు, మోసపూరిత ప్రకటనలకు లోను కాకుండా నాణ్యమైన వస్తువులు, సేవలనే కొనుగోలు చేయాలని పేర్కొన్నారు.

జాతీయ వినియోగదారుల దినోత్సవం- 2025 సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినియోగదారుడనైన నేను కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు బిల్లు తీసుకోవడం, ఎంఆర్పీ కంటే అధిక ధర చెల్లించకపోవడం, లేబుల్పై పేర్కొన్న నాణ్యత, పరిమాణం, ధర, స్వచ్ఛత వంటి అంశాలను పరిశీలించడం, సురక్షితమైన మరియు పర్యావరణహిత ఉత్పత్తులను ఎంచుకోవడం వంటి అంశాలపై విద్యార్థులు ప్రమాణం చేశారు. లోపభూయిష్ట వస్తువులు, పేలవమైన సేవలు, వినియోగదారుల దోపిడీపై అవసరమైతే వినియోగదారుల కమిషన్ను ఆశ్రయిస్తామని ప్రతిజ్ఞ చేశారు. వినియోగదారుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్



24న ఎస్కేవీటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవ సందర్భంగా ముగింపు సభను నిర్వహిం చనున్నట్లు తెలిపారు.

ఈ ముగింపు సభకు జిల్లా జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్ అధ్యక్షత వహించనున్నారని, వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియ జేశారు. ఈ ర్యాలీలో లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ కుమార్, జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు గొట్టుముక్కల అనంతరావు, ఏఎస్ఓ ఎం.నాగాంజనేయులు, హెడ్మాస్టర్ ఎం.వి.ఎం. సుబ్రహ్మణ్యం, డీఎస్వో సిబ్బంది సుజాత, సురేష్, ఎస్కేవీటీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం స్థానిక వైయస్సార్ గార్డెన్స్ భాష్యం పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ చాంప్స్ విద్యార్థులు రైతుల వేషధారణలో అలరించారు. సమీపంలోని పొలాలను సందర్శించి రైతులు చేస్తున్న వ్యవసాయ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతుల కష్టాన్ని, శ్రమను అర్థం చేసుకొని వారి సేవల పట్ల గౌరవ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు మాట్లాడుతూ భారతదేశ ఐదవ ప్రధానమంత్రి మరియు భారతరత్న చౌదరి చరణ్ సింగ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటామని, రైతుల కృషి వల్లే దేశానికి ఆహారం అందుతోందని, విద్యార్థులకు సూచించారు.

# జాతరే..జాతర!

**మొదటిపేజి తరువాయి**

పెళ్లిళ్లు గాని,వేడుకలు గాని జరగడానికి వీలు లేదనేది పురాతన నానుడి. దీని ప్రకారమే ప్రకార అప్పటి నుంచి ఇప్పటిదాకా ఈ ఆచారాన్ని తప్పనిసరిగా పాటిస్తారు. అమ్మవారి జాతర ప్రారంభమైన వెంటనే ఇతర ప్రత్యేక పూజలు నిలిపి వేస్తారు. కేవలం వచ్చే ఏడాది ఫిబ్రవరి రెండవ తేదీ వరకు పెళ్లిళ్లు,పేరంటాలకు ఆస్కారమే లేదు. తూర్పు వీధి, పడమర వీధి, దక్షణవీధి,పవర్పేటలలో ఇప్పుడు వీధులని అమ్మవార్లకు సారె తీసుకువెళ్లే మహిళ భక్తులతో కిటికీటలాడుతున్నాయి. ఎప్పుడైతే జాతర ప్రారంభమైందో అప్పటినుంచి అమ్మవార్లు కొలువుతీరిన మేడలు వద్దకు వేలాదిమంది భక్తులు తరలి వస్తున్నారు.

**- వ్యాపారంపై ప్రభావం -** జాతర దృష్టిలో ఉంచుకొని ఏలూరు నగర పరిధిలో వస్త్రా, బంగారు దుకాణాల వ్యాపారంపై తీవ్ర ప్రభావం పడింది. జాతర సమయంలో కొత్త బట్టలు కొనుగోలుగాని, బంగారు వెండి ఆభరణాలు కొనుగోలుగాని చేయి రాదని ఆచారం తో చాలామంది వీటికి దూరంగా ఉన్నారు. దసరా దగ్గర నుంచి సంక్రాంతి వరకు సాధారణంగా కొనుగోళ్లు భారీ గా ఉంటాయి. అయితే ఈసారి మాత్రం అమ్మకాలు, కొనుగోళ్లు పూర్తిగా తగ్గు ముఖం పట్టాయి. సంక్రాంతికి 20 రోజులు ముందుగానే పిండి వంటలు ప్రారంభం అయ్యేవి. కాని ఇప్పుడు ఆ హడావుడిలేదు. క్రిస్టమస్ పండుగ సందర్భంగా కొంతలో కొంత ఈ నెలలో అమ్మకాలు, కొనుగోళ్లు సాగాయి. అయితే ఏలూరు వన్ టౌన్, టూ టౌన్ ప్రాంతం లో అత్యధికులు జాతర లో ఇప్పటికే నిమగ్నం అయ్యారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్, ఎస్ఎంఆర్ పెదబాబు, ఆర్టీసీ రీజనల్ చైర్మన్, జనసేన నేత రెడ్డి అప్పలనాయుడు వంటి వారంతా రోజూ అమ్మవారి జాతరను పర్యవేక్షస్తున్నారు. ఇంతకుముందు 12 ఏళ్లకు ఓసారి జాతర జరిగేది. ఇప్పుడు ఏడేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్నా భక్తులు మాత్రం రెండితలు పెరిగారు. నగర వీధుల్లో అమ్మవార్లు ఊరేగింపు జరుగుతుంది. పోలీస్ లు సైతం ఇప్పటికే రౌడీ షీటర్ల ను బైండోవర్ చేశారు.

## టీడీపీని మరింత పట్టిష్ట పరచటమే ధ్యేయంగా కృషి

**మొదటిపేజి తరువాయి**

పరిధిలోని సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. ఈడాకు రెవెన్యూకు మధ్య సమన్వయం లోపించిందని,దీనివలన ఈడా పరిధిలో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్య కూడా పరిష్కరించాలని కోరారు. తాను ఇప్పటివరకు అబ్జర్వర్గా విధులు నిర్వహించిన కైకలూరు,పోలవరం, చింతలపూడి నియోజక వర్గాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేశానని,ఇకముందు జిల్లా అధ్యక్షునిగా జిల్లాలో క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కలిగించి పార్టీ పట్ల ప్రజలకు మరింత విశ్వాసం పెంపొందించేలా కృషిచేస్తానని బడేటి చంటి ముఖ్యమంత్రికి వివరించారు. నాయకులందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతానని,మీరు నాపై ఉంచిన నమ్మకానికి పదింతలు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు చంటి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎరువుల కొరత ఎదురైతే అధికారులపై చర్యలు

**మొదటిపేజి తరువాయి**

విత్తనాల నాణ్యతను వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల సిబ్బంది పరిశీలించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు ఎక్కడా పంపిణీ కాకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రానున్న 10 రోజులపాటు ఆకస్మిక తనిఖీలు చేయాలనీ,కల్తీ ఎరువులు,విత్తనాలు అమ్మే వర్తకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్,కోకో వంటి ఉద్యానవన పంటలసాగువిస్తీర్ణంపెంచేలాచర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని లక్ష్యం కన్నా ఎక్కువగా పెంచామన్నారు. ఆయిల్ పామ్ ఉత్పత్తి సామర్థ్యానికి తగిన విధంగా జిలాల్లో ఆయిల్ ఫ్యాక్టరీలు ఉన్నాయా అని పరిశీలించాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, జిల్లా ఉద్యానవన శాఖాధికారి షాజా నాయక్, మైక్రో ఇరిగేషన్ అధికారి రామ్మోహన్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో చేతులు కోల్పోయిన మహిళకు మంత్రి సుభాష్ రూ.20 వేలు వితరణ

**మొదటిపేజి తరువాయి**


కోన లక్ష్మిఅనే మహిళ ప్రమాదవశాత్తు రెండు చేతులు కోల్పోయిన దయనీయ పరిస్థితిని స్థానిక నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకు వచ్చారు. మానవత్వంతో స్పందించిన మంత్రి తక్షణ సహాయంగా రూ.20 వేలు చెక్కు అందించారు. కష్టకాలంలో సహాయం చేసిన మంత్రి సుభాష్ మంచితనానికి లక్ష్మీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## గోడను మోటారు సైకిల్ ఢీకొన్న ఘటనలో ముగ్గురు మృతి

**మొదటిపేజి తరువాయి**

భార్య,కుమార్తె ఉన్నారు. భార్య గర్భవతి కావడంతో ఆ కుటుంబంలో మరణించాడనే వార్త తెలియడంతో కుటుంబ సభ్యులు తన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఏలేటి రాజు పొలమూరు లోని పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్నాడు. ఏలేటి భాస్కర్ రావుకు ఒక్కడే కుమారుడు కావడంతో గంపెడు ఆశలు పెట్టుకున్న కొడుకు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని రోధించడంతో కన్నీరు పర్యంతమయ్యారు. కోళ్ల సత్యనారాయణ తండ్రి నాగరాజు పెయింటర్ వృత్తి నిర్వహించుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నా చేతికొచ్చిన కొడుకు తనకు తోడుగా ఉంటాడని భావించిన తండ్రికి కొడుకు మరణించడం తీవ్ర రోదనకు గురిచేసింది. దీంతో పొలమూరులో విషాదఛాయలు వ్యాపించాయి. ఎపి05డిఎం5009 జూక్ బైక్ పై వెళుతుండగా మార్గ మధ్యలో అదుపుతప్పి బస్టాండ్ సమీపంలో కూరగాయల దుకాణం నుండి దూసుకుని వెళ్లి గోడను ఢీకొని సంఘటనలో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనపై పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాయుడు విజయ్ కుమార్ సంఘటన స్థలానికి పరిశీలించి,కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అంకన్నగూడెం గ్రామానికి చెందిన కలా చంద్రరావు దంపతులకు పుడమిపుత్ర పురస్కారం




**పెదవేగి,మేజర్ న్యూస్** :జాతీయ రైతుదినోత్సవం సందర్భంగా హైదరాబాదు నాంపల్లి గాంధీభవన్ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మహాత్మాగాంధీ స్థిర విజ్ఞాన సదస్సు-స్వదేశీమేళా 2025 కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంలో విశేషసేవలు అందిస్తున్న రైతు దంపతులను సత్కరించారు. దీనిలో భాగంగా పెదవేగి మండలం అంకన్నగూడెం గ్రామానికి చెందిన కలా చంద్రరావు పడమేపుత్ర పురస్కారానికి ఎంపికయ్యారు.తన 10 ఏకరాలు వ్యవసాయ భూమిలో పాలి క్రాపింగు విధానంతో ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా అమలు చేస్తూ,వినూత్న వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్నారు. ఆయన చేపట్టిన ప్రకృతి వ్యవసాయ ప్రయోగాలు రైతులకు ఆదర్శంగా నిలవడంతో జాతీయరైతు దినోత్సవం పురస్కరించుకుని రైతు దంపతులకు పుడమిపుత్ర పురస్కారం -2024 ను అందజేశారు. వ్యవసాయంలో రసాయనాలు వినియోగాన్ని తగ్గించి, మట్టిసారాన్ని పరిరక్షిస్తూ, స్థిరమైన పంట దిగుబడులు సాధించినందుకుగాను ఈ పురస్కారాన్ని రైతు దంపతులకు సంయుక్తంగా ప్రధానం చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి, రైతు ఆదాయ వృద్ధి సాధ్యమని ఆయన నిరూపించారని నిర్వాహకులు తెలిపారు.

## వైసీపీ నేత కావలి నాని తండ్రి మృతి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** వైసీపీ నియోజకవర్గ నాయకులు కావలి నాని తండ్రి కావలి నరసింహారావు (అబ్బులు) (74) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. భీమవరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నరసింహారావు లేస్ వ్యాపారం చేస్తూ ఉంటారు. ఆయనకు ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు కలరు. పెద్ద కుమారుడు నాని వైయస్సార్ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఆవిర్భావం నుండి అంకితభావంతో పనిచేస్తున్నారు.నాని భార్య కావలి రామసీత వైసీపీ పార్టీ తరఫున కౌన్సిలర్ గా గెలుపొంది ప్రస్తుతం కొనసాగుతున్నారు. నరసింహారామృత్తి పట్ల వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,ఎంపీపీ మైలాబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, పలువురు లేసు వ్యాపారులు, ప్రముఖులు వివిధ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

## ఐవిఎఫ్ రాష్ట్ర సేవాదళ్ చైర్మన్ గా కోన హనుమాన్ బాబు



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ :** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర విభాగంలో రాష్ట్ర సేవాదళ్ చైర్మన్ గా కోన హనుమాన్ బాబును నిర్మించినట్లు రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గోంట్ల రామ్మోహన్రావు, కోశాధికారి సుబ్బారాయులు ప్రకటించారు. అనేక సేవా కార్యక్రమాలలో ముందుండి నడిపించే సత్తా కలిగిన వ్యక్తి, అనేక శివ కార్యక్రమాలు నిర్వహించిన వ్యక్తి కాదు కోన హనుమాన్ బాబుకి జిల్లాలో, రాష్ట్రంలో ఒక మంచి గుర్తింపు ఉంది. సేవా దళ్ చైర్మన్గా హనుమాన్ బాబు నియామకం పట్ల పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందనలు తెలియజేశారు

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరో 20 పడకల మంజూరుకు కృషి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెంలోని మొగళ్ళపు నరసయ్య నురు పడకల ప్రాంతీయ ఆసుపత్రిలో మరో 20 అదనపు బెడ్లతో ప్రత్యేక వార్డును అందుబాటులోకి తీసుకురావాలని హెచ్ డి ఎస్ కన్వీనర్,ఆసుపత్రి సుపరిడెంటెంట్ డాక్టర్ బేబీ కమల అధ్యక్షతన జరిగింది. ఆసుపత్రి సమస్యల గురించి,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల సిబ్బంది దగ్గర వివరాలు సేకరించారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఇకనుండి ప్రతి ఓపి పేషంట్ వైద్య సమస్య ఆన్లైన్ నమోదు చేయాలని,రక్త పరీక్షలు,ఫార్మసీ పూర్తిగా ఆన్లైన్ ద్వారా పేపర్ వేస్ గా తయారు చేయటం జరుగుతుందని సిబ్బందికి,డాక్టర్లకు తెలిపారు.రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో రోగులకు అందుబాటులోకి రానున్నాయని అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సమావేశం లో అభివృద్ధి కమిటీ మెంబర్లు కంచర్ల గణేష్,నాయుడు శ్రీను, కోటగిరి ప్రమీల,వైద్య వైద్యతర సిబ్బంది పాల్గొన్నారు.

# చుండూరి కోటయ్య-రామశేషమ్మ ట్రస్ట్ సహకారంతో 15 కృత్రిమ కాళ్ళ అమరిక



**లఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** గుంటూరుకు చెందిన చుండూరి కోటయ్య-రామశేషమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో మండలం తోటపల్లి గ్రామంలో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌లోని 15 కృత్రిమ కాళ్ళను అమర్చడం జరిగిందని హీల్ సిఈఓ కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు.పుట్టుకతో గాని,ప్రమాదం వల్ల గాని శరీర అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా అందజేస్తున్న హైటెక్ కృత్రిమ కాళు తక్కువ బరువు కలిగి ఎక్కువ కాలం మన్నుతాయాన్నారు. చుండూరి కోటయ్య చారిటబుల్ ట్రస్ట్ ఇప్పటి వరకు హీల్ కృత్రిమ అవయవ కేంద్రం ద్వారా 67 మంది దివ్యాంగులకు 72 కృత్రిమ కాళ్ళు అందచేశారని తెలిపారు.ఆర్థిక సహాయం అందచేసిన చుండూరు మధుసూదనరావు, బుజ్జమ్మ లను ఆయన అభినందించారు.హీల్ సంస్థ తరపున ఇప్పటివరకు 838 కృత్రిమ కాళ్ళను అందచేశామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు ఆర్. రమేష్, పిన్నమనేని మెడికల్ కాలేజీ పూర్వపు ప్రిన్సిపాల్ డా. చాపరాల మాధవరావు, డా.సి.హెచ్. పుష్ప, హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, కార్యదర్శి తాతినేని లక్ష్మీ,సీనియర్ టెక్నీషియన్ కె.చిన్నా కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి



**భీమడోలు,మేజర్ న్యూస్ :** విద్యార్థులు విద్య తో పాటు క్రీడల పట్ల సైతం ఆసక్తి కనపరచాలని జిల్లా యూత్ ఆఫీసర్ సుంకర రాము కోరారు. భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ,జూనియర్ కళాశాల వేదికగా మంగళవారం మేరా యువభారత్ క్రీడా కార్యక్రమాలను జిల్లా స్థాయిలో నిర్వహించారు. జిల్లా పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్,కబడ్డీ ,రన్నింగ్ ,ఇతర అంశాల్లో నిర్వాహకులు పోటీలు నిర్వహించారు.విజేతలుగా నిలిచిన వారికి మినిస్ట్రీ ఆఫ్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ వారు పతకాలు ,ప్రసంశాపత్రాలు, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొమ్ము రవికుమార్, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భవానీ సింగ్ పాల్గొన్నారు.

## రైలు ఢీకొని సీతంపేటకు చెందిన యువకుడు మృతి



**దెందులూరు,మేజర్ న్యూస్ :** దెందులూరు మండలం సీతంపేట గ్రామంలోని రైలు ప్రమాదంలో యువకుడు మంగళవారం మృతి చెందాడు. సీతంపేట గ్రామానికి చెందిన కాలి సన్నీ (20) అనే యువకుడు ఐటిఐ పూర్తి చేసి బెంగళూరులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు సెలవు పై స్వగ్రామానికి వచ్చాడు. మంగళవారం బయటకు వెళ్లిన అతను రైలు ప్రమాదంలో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రైల్వే ఎస్ఐ శివన్నారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చాట్రాయి,మేజర్ న్యూస్:** మండలంలోని సి గుడిపాడు గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి ఇటీవల మృతి చెందారు. నరసింహారావుపాలెం సొసైటీ తరపున చైర్మన్ కట్టా నాగ దుర్గారావు మృతుని కుమారుడు పుల్లారెడ్డికి మంగళవారం 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులు సొసైటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేశిరెడ్డి ప్రతాపరెడ్డి,దొడ్డ సాంబిరెడ్డి,మిద్దె నాగరాజు,సొసైటీ సిబ్బంది,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోర్టు ప్రాంగణం నందు సెమీ క్రిస్మస్ వేడుకలు



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** జంగారెడ్డిగూడెం కోర్ట్ ప్రాంగణంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఎస్.ఆర్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్, జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫాస్ట్ క్లాస్ కె.ఎస్ రాజరాజేశ్వరి తేజస్వి పాల్గొని క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, న్యాయవాద గుమస్తలు,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'గూడెం'లో కూటమి ఆత్మీయ సమావేశం



– రాబోవు రోజులకు శుభ సంకేతం : విప్ బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** బీ కూటమి ప్రభుత్వ తాడేపల్లిగూడెం నియోజకవర్గం అన్ని పార్టీల నాయకుల సహాయ సహకారాలతో తలపెట్టి విజయవంతంగా నిర్వహించిన ప్రతి కార్యకర్తకు తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం మండలం కొండాలమ్మ గుడి వద్ద ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశానికి జనసేన తెలుగుదేశం పార్టీ మరియు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు, అధికారులు, పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాబోవు రోజులను రానున్న ఎన్నికలకు కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ పిలిచిన ప్రతి ఒక్కరు హాజరయ్యారని ఆయన చెప్పారు. అన్ని శాఖల అధికారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని చెప్పారు. జనసేన యువనాయకులు బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని అందుకున్న ప్రతి ఒక్కరూ ఆత్మీయ సమావేశం లో పాల్గొని విందును ఆస్వాదించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు శాసనసభ్యులు, పత్సమట్ల ధర్మరాజు, గోవిందరావు, తోట గోపి,ఈతకోట తాతాజీ,వుల్లా బాబి, అడపా ప్రసాద్, తోట రాజా, పరిమి రవికుమార్ , పట్నాల రాంపండు,కసిరెడ్డి మధులత, వాడపల్లి సుబ్బరాజు, బేతిన సాయి గిరిధర్, రామ్ లక్ష్మణ్, పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## చీఫ్ ఫార్మసీ ఆఫీసర్ ఇరపా అమ్మాజీకి యోగాసన పోటీలలో జాతీయ స్థాయి అర్హత



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి నందు చీఫ్ ఫార్మసీ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న ఇరపా అమ్మాజీ (అమూల్య) యోగాసన పోటీలలో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు.యోగాసన భారతి అనుబంధంగా యోగాసనా స్పోర్ట్స్అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆగస్టు 21 నుండి 24 వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో మహిళా విభాగం సీనియర్ బిలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈనెల 29 నుండి జనవరి 3 వరకు మహారాష్ట్ర సంగమనేరు ధనా గ్లోబల్ స్కూలులో నిర్వహించనున్న జాతీయస్థాయి యోగాసనా పోటీలకు అర్హత సాధించారు. ఇరపా అమూల్య కుటుంబ బాధ్యతలు, విధి నిర్వహణను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ,మరోపక్క నిరంతర యోగాసన సాధన చేస్తూ 100కు పైగా యోగాసనాలు నేర్చుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాసనాలు, క్రీడలు ద్వారా ఉద్యోగంలో కలిగే వత్తిడిని తగ్గించవచ్చునని,శారీరక దృఢత్వం తోపాటు, మానసిక ప్రశాంతతను పొందవచ్చునన్నారు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే ఆటలు,యోగాసనాలు ప్రోత్సహించాలని సూచించారు.

## ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం



**భీమడోలు,మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయమని, భీమవరం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఆచార్యులు గాలయ్య, పొలసానిపల్లి గ్రామానికి చెందిన పాస్టర్ యేసయ్య కోరారు. భీమడోలు శ్రీ మాధురి జూనియర్ కళాశాల ఆవరణలో కరస్పాండెంట్ కె. ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆచార్య గాలయ్య, పాస్టర్ యేసయ్య విద్యార్థులు విద్య నేర్చుకోవడం తోపాటు, నైతిక విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి సహకరిస్తుందన్నారు. విద్యార్థులు రానున్న కాలంలో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా తయారు కావాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు. పలువురిని ఆకట్టుకున్నాయి.

# జంగారెడ్డిగూడెం రూరల్ మండల టిడిపి అధ్యక్ష ,కార్యదర్శులు వీరే



**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్ :** తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జంగారెడ్డిగూడెం మండలం రూరల్ లోని 20 గ్రామ పంచాయతీలకు టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ లింగపాలెం మండలంలో జరిగిన నియోజకవర్గ టిడిపి సమావేశంలో ప్రకటించారని నూతనంగా నియమించబడిన మండలటిడిపి అధ్యక్షులు కుక్కల మాధవ రావు బుధవారం సూర్యప్రతినిధికి తెలిపారు. పంగిడిగూడెం అధ్యక్షురాలు మల్లెల్లి చిట్టెమ్మ, ప్రధాన కార్యదర్శి మొక్కపాటినాగ సుబ్రహ్మణ్యం, పట్టెన్న పాలెం పోకల సీతారాముడు,ధకూరి రమేష్, పేరంపేట గోలి రామకృష్ణారెడ్డి, కంకిపాటి భార్గవ, శ్రీనివాసపురం ఏలికే వరప్రసాదరావు,తడికల దావీదు, తాడువాయి కనికెళ్ళ శ్రీనివాసరావు,తెల్లగొర్ల ఆంజనేయులు ,టెక్కినవారి గూడెం పోతన భవాని శంకర్,యంట్రపాటి నాగ శ్రీను,వేగవరం ఆలపాటి దుర్గారాం ప్రసాద్ (రాము),లక్క బత్తుల వెంకట స్వామి,ఏ పోలవరం తిరుమలశెట్టి నాగధర్మరాజు,కంచర్ల మధుబాబు, అక్కంపేట తరిపిరెడ్డి రామకృష్ణ,మోషేసిద్ధరావు ,చక్రదేవర పల్లివెట్ల ఆంజనేయులు, సాయిల రాంబాబు, దేవులపల్లి సింహాద్రి రవి,చల్లారిచంద్రశేఖర్, గుర్వాయిగూడెం చిటికెన శ్రీనివాసరావు, బాకీ రాధాకృష్ణారెడ్డి,కేతవరం యరమళ్ళ వివి సత్యనారాయణ, పేరుమల్ల మోహన ధర్మేంద్ర, లక్కవరం గద్దె వెంకటసుబ్బారావు, కంభపు రామిరెడ్డి ,మైసన్నగూడెం గారపాటి ఆర్.కె.నాదార్,కుక్కల సీతారామ రాజు, నాగులగూడెం దాసరి పులపాకుల శివాజీ, నిమ్మల గూడెం దాసరి అప్పారావు, కొండ్రెడ్డి వీరస్వామి,వాసంతి ధర్మయ్య,పుట్లగట్లగూడెం శిలం వెంకటరాజు, బాదరాల వీరబాబు, తిరుమలపురం వెలగలసత్యనారాయణ,చిమ్మిల్లి లక్ష్మి శ్రీకాంత్, అమ్మపాలెం మేనేని బాబురావు,మర్లపూడి బ్రహ్మయ్యను అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ప్రకటించారని మండల టిడిపి అధ్యక్షులు కుక్కల మాధవరావు తెలిపారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని రుస్తుంబాద పంచాయతీ మంగళ గుంటపాలెంలో గల సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ 14వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈకార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్య అతిథిగా హాజరై, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలుతెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ,శాంతి,సేవ భావానికి ప్రతీక అని సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.యేసుక్రీస్తు బోధనలు మానవత్వానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ సహనంతో, పరస్పర గౌరవంతో జీవించాలని అన్నారు. ఈ సందర్భంగా సంఘస్తులు నాయకర్ ను సాలువాతో సత్కరించారు.

## 8,9 తేదీలలో భారతీయ సాహిత్యం - వ్యక్తిత్వ వికాసంపై వర్క్ షాప్



**ఏలూరు, మేజర్ న్యూస్ :** స్థానిక సెయింట్ తెరిసా మహిళా స్వయంప్రతిపత్తి కళాశాలలోని తెలుగు, హిందీ విభాగం వారు ప్రాచీన భారతీయ సాహిత్యం – వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై జనవరి 8,9 తేదీలలో రెండు రోజులు అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ తెలియజేశారు.నెల్లూరుకి చెందిన ప్రాచీన భాషా విశిష్ట అధ్యయన కేంద్రం వారి తొ కలసి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హిందీ తెలుగు విభాగాధిపతి డా.సి.హెచ్. వి.మహాలక్ష్మి మాట్లాడుతూ ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత పండితులు పరిశోధకులు, భాషా వేత్తలను ఒక చోట చేర్చి ప్రాచీన భారతీయ సాహిత్య సంప్రదాయాల జ్ఞానంపై అర్థవంతమైన చర్చల్లో పాల్గొనేలా చేస్తుంది.కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిస్టర్ మెర్సీ తెలుగు హిందీ విభాగ అధ్యాపకులు, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి ఏ జ్యోతిర్మయి తో కలిసి కార్యక్రమ వివరాలతో కూడిన పత్రికను ఆవిష్కరించారు.

## ఎంపీ కార్యాలయంలో సిఆర్ఎంఎఫ్ చెక్కుల పంపిణీ.



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు శాంతి నగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ జరిగింది. వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ, వైద్యం కోసం ఆర్థిక సాయం కోరుతూ ఎంపీ కార్యాలయానికి వచ్చిన 66 మంది లబ్ధిదారులకు 45 లక్షలు విలువైన సిఆర్ఎంఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితి సహకరించక, వైద్యం చేయించుకునే స్థోమతు లేక ఇబ్బందులు పడుతున్న తమను సిఆర్ఎంఎఫ్ ద్వారా ఆదుకున్న ఎంపీకి జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, పోలవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# చదువుతోనే పేదరిక నిర్మూలన





**– 62 మంది కోసం ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు**

**– జిల్లా డిఆర్డిఎ పిడి విజయ రాజు,సెట్ వెల్ సీఈఓ ఈడీ కోట ప్రభాకర్**

**ఏలూరు రూరల్, మేజర్ న్యూస్:** వైయస్సార్ కాలనీలోని జవహర్ బాల భవన్‌లో డంపింగ్ యార్డ్‌లో పనిచేసుకుంటూ జీవిస్తున్న కుటుంబాలకు,పేద కుటుంబాలకు ఇండోర్‌లో హిందుస్థాన్ కన్స్ట్రక్షన్ కంపెనీలో జనరల్ మేనేజర్‌గా పనిచేయుచున్న చోళ్ళ వెంకటేశ్వరరావు (పెద్ద అంబేద్కర్) సౌజన్యంతో దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఎస్‌టిఏ రాష్ట్ర ఏపీ ఎస్ టి ఏఅసోసియేట్ అధ్యక్షుడు జి.జె.ఎ స్టీవెన్ అధ్యక్షత వహించగా, ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ దిడ్ల అంజిలో, యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఏపీ ఎస్ టి ఏ షేక్ ముస్తఫా ఆలీ,జిల్లా అధ్యక్షుడు కాటి వెంకటరమణ, ఏలూరు స్మార్ట్ సిటీ లైన్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షులు మార్గాన్ని శ్రీనివాసరావు, రిటైర్డ్ ఏఎస్ఐ రామారావు, సీనియర్ ఉపాధ్యాయులు గంగరాజు, వడ్డిగూడెం ప్రధానోపాధ్యాయిని సునీత, ఉపాధ్యాయులు శివప్రసాద్ కిరణ్ కుమారి, ధనలక్ష్మి యామిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ పిడి విజయ రాజు మాట్లాడుతూ అత్యంత పేద రికంలో మగ్గిపోతున్న మీకు చదువు ఒకటే మార్గమని,చదువు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని ఈరోజు నుంచి తప్పనిసరిగా పాఠశాల మానకుండా వెళ్లాలని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని, తెలియజేశారు. ఆధార్ కార్డులు వ్యవస్థ ఏర్పడి 18 సంవత్సరాలు అయిందని, ఇంకా ఈ ప్రాంతంలో ఆధార్ కార్డు లేని 62 మంది ఉన్నారంటే ఆశ్చర్యం వేస్తుందని, వారందరికీ స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆధార్ కార్డులు వచ్చేటట్టు ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు. దుప్పట్లు పంపిణీ చేసిన దాతకు కృతజ్ఞతలు తెలియజేశారు సెట్ వెల్ సీఈఓ కోట ప్రభాకర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు అనేది లేకపోవడం అత్యంత దారుణమైన విషయమని, మనం దేశపౌరులుగా ఉన్నామంటే ఆధార్ ద్వారా గుర్తింపు వస్తుందని ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకమైనా ఆధార ద్వారానే వస్తుందని ఇంత వెనుకబాటుతనం లో ఉన్న మీకు తప్పక మార్పు రావాలని, పిల్లలందరిని చదివించాలని కోరారు. మీకు మా వంతు సహాయం చేస్తామని తెలియజేశారు. అనంతరం అతిధులు ద్వారా 90 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.

# ఒంగోలులో పర్యటించిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**ఒంగోలు/నరసాపురం, మేజర్ న్యూస్ :** నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజకవర్గం కొత్తపట్నం పల్లెపాలెం మత్స్యకార గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లుపెద్దిరాజు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు చేపల వ్యాపారం చేసుకోవడానికి ఆర్థిక సాయంలోను రూపంలో ఇప్పించాలని, కమ్యూనిటీ హాల్, నెట్ మేకింగ్ సెంటర్, బీసీ భవనం కట్టించాలని కోరారు. ఎండు చేపలు డ్రై చేసుకోవటానికి ప్లాట్‌ఫార్మ్స్ కట్టించాలని, ఉండటానికి ఎండు చేపలు స్టోర్ చేసుకోవడానికి గదులు ఏర్పాటు చేయాలని స్థానికులుతెలిపారు. ఈ సమస్యలు తీర్చే విధంగ స్థానిక ఎమ్మెల్యేదృష్టికి తీసుకెళ్లి తద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏడి. సంఘాని శ్రీనివాస్ రావు, ఎఫ్డిఓ ఆశ, విఎఫ్ఐ స్వర్ణలత,పిన్ని నరసింహారావు నాయుడు వెంకటేశ్వర్లు, పిన్ని దేవప్రసాదం,సైకం బాలకోటయ్య, ద్వారకాపుల శ్రీనివాసరెడ్డి, కమ్మ శ్రీనివాసరావు, పనమల సుబ్బారావు, ఐల గౌతమ్ రాజు, సింగోతి ఏడుకొండలు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వర్లు, కొక్కిరిగడ్డ గౌరీ శంకర్, కొక్కిలిగడ్డ భగవాన్, సైకం పోతురాజు, కొక్కిరిగడ్డ లక్ష్మణ్, పెద్ద సింగ్ వెంకటేశ్వర్లు, కొక్కిరిగడ్డ రత్తయ్య, టీడీపీ సంస్కృతిక విభాగ సెక్రెటరీ తమ్మి శ్రీను, పోతురాజు, కర్రీ వీరాలంకయ్య, కోక్కిలగడ్డ రత్తయ్య, మేకల జకరయ్య, లక్ష్మణ్, ఏడుకొండలు, సుబ్బయ్య, శ్రీనివాసు, సుబ్బారావు సాగర మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

# ఖడ్గపూర్ నాటకపరిషత్‌కు న్యాయ నిర్ణేతగా 'మానాపురం'



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖర్గ్పూర్ ప్రవాశాంధ్ర నవ్య కళాపరిషత్ 69వ వార్షిక జాతీయస్థాయి నాటికల పోటీలకు పాలకొల్లుకు చెందిన మానాపురం సత్యనారాయణ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పశ్చిమ బెంగాల్లోని రాష్ట్రంలో ఖర్గపూర్ లోని రైల్వే ఉద్యోగులు ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని దాదాపు 68 సంవత్సరాల క్రితం ఈ నాటికి పోటీలను ప్రారంభించారు. సినిమా థియేటర్ మాదిరిగా సొంతంగా ఇండోర్ వేదికను కూడా ఏర్పాటు చేసుకొని అత్యంత వైభవంగా నాటికల పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు ఏడు నాటికలు ప్రదర్శించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయతలగా ఆంధ్రప్రదేశ్ పాలకొల్లుకు చెందిన మానాపురం సత్యనారాయణ ,చత్తీస్గడ్ రాష్ట్రం, భిలాయ్‌కి చెందిన లండ రుద్ర మూర్తి, కలకత్తాకు చెందిన బల్ల ప్రకాష్ రావు వ్యవహరించారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ సంస్థ కార్యదర్శి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మానాపురం సత్యనారాయణను ఘనంగా సత్కరించి అభినందించారు. మానాపురం సత్యనారాయణకు ఖర్గ్పూర్‌లో సన్మానం జరగడం పట్ల పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కెవి కృష్ణ వర్మ ,గౌరవ అధ్యక్షుడు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి ఉపాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, విటాకుల రమణ కార్యదర్శి జక్కంపూడి కుమార్ సహాయ కార్యదర్శులు దాసరి నాని ,రెడ్డి వాసు ,కోశాధికారి కొనిజేటి గుప్త,కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, నడపన శ్రీనివాస్ అంగర వీరభద్ర కుమార్,కొల్లి కొండ ప్రసాద్, జి ఎస్ ఎన్.రవి అభినందనలు తెలిపారు.

## నంద్యాల మెన్స్ వేర్‌ను ప్రారంభించిన 'దేశం' నేత నాయుడు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాత బజార్లో మంగళవారం నూతనంగా నంద్యాల వారిచే నంద్యాల మెన్స్ వేర్ జెంట్స్ బట్టల షాప్ ఏర్పాటు చేశారు. ఈ షాపు ప్రారంభంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ బ్రాండెడ్ కలిగిన క్వాలిటీ దుస్తులను తక్కువ ధరలలో అందుబాటులోకి తీసుకువస్తే వ్యాపారం మరింత అభివృద్ధి అవుతుందన్నారు. వ్యాపార రంగంలో ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంటే మరింత ముందుకు వెళ్తారని నాయుడు అన్నారు. ఈ సందర్భంగా వస్త్ర వ్యాపారం ప్రారంభించిన యువకులకు నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటివైద్య శిబిరం ప్రారంభించిన విప్ నాయకర్



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారామపురం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, ప్రజలందరూ ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని,ముఖ్యంగా కంటి సంబంధిత సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన కంటి వైద్యులు పాల్గొని ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత మందులు, సలహాలు అందించారు. పలువురు పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం సొసైటీ అధ్యక్షులు కలవకొలను తాతాజీ, మొగల్తూరు సొసైటీ అధ్యక్షులు నిప్పులేటి తారక రామారావు, వలవల నాని, ఏఎంసి వైస్ చైర్మన్ దేశనీడి గంగాధర్ సహకార సంఘం ప్రతినిధులు,వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఐఎల్‌టిసిలో ఎగ్జిబిషన్ ను సందర్శించిన రాజ్యసభ సభ్యులు 'పాకా '





**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో గల అంతర్జాతీయ లెస్ ట్రేడ్ సెంటర్లో జరుగుతున్న ఎగ్జిబిషన్ అండ్ సేల్ ను మంగళవారం రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ సందర్శించారు.

ఈనెల 20 నుండి 24 వరకు కేంద్ర హస్తకళల శాఖ ఆధ్వర్యంలో ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. సందర్శించిన రాజ్యసభ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఐఎల్‌టిసి కన్వీనర్ కలవకొలను నాగ తులసీరావ్ రాజ్యసభ సభ్యులకు వివరించారు. ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజానీకం హాజరయ్యారు.

# ఉమ్మడి ప.గో.జిల్లా ఇరిగేషన్ ఇంజనీర్ల నూతన కార్యవర్గం



ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు ఇరిగేషన్ సర్కిల్ కార్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్నికలు మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శు లుగా బాతుల వెంకట స్వామి, పిడుగు గనిరాజు ఎన్నికయ్యారు.ట్రెజరర్ గా ఎం. హిమరత్న ,అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎస్. జగదీశ్వరరావు ,వైస్ ప్రెసిడెంట్లుగా సిహెచ్. వి.సత్యనారాయణ, పి. ధనుంజయులు ,ఎన్. రామేశ్వర నాయుడు,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎం.వి.ఎస్.క ృష్ణ ప్రసాద్, టి.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలుగా నీరుపూడి సుజాత, గుర్రాల మనోజ్ కుమార్,ఆర్.ఆర్. కళ్యాణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కొమ్మిన ధర్మ జ్యో ,ఆకేటి శ్రీ వెంకట లక్ష్మి ఎన్నుకయ్యారు.గౌరవ సలహా దారులుగా సిహెచ్.దేవప్రకాష్, పి.సుబ్రహ్మణ్యేశ్వరరావు ,కే.రాజు ,పి.సీతా రాములు నామినేట్ చేయబడ్డారు. జలవనరులశాఖకు చెందిన అసోసియేషన్ ఆఫ్ ఇంజనీర్స్‌కి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకోబడిన వెంకటస్వామి, గనిరాజు మాట్లాడుతూ ఇంజనీర్స్ సాధక బాధలను అర్థం చేసుకొని పరిష్కరించడానికి ఈసంఘంఒక వారధిలా ఉంటుందని తెలిపారు. అసోసియేట్ ప్రెసిడెంట్ జగదీశ్వరరావు మాట్లాడుతూ 2026 డైరీ ఇనాగిరేషన్ కార్యక్రమాన్ని వచ్చే నెలలో ఏలూరు ఇరిగేషన్ సర్కిల్, పోలవరం ప్రాజెక్టు రైట్‌మెయిన్ కెనాల్ ఏలూరు సర్కిల్లో నిర్వహిస్తామన్నారు. ఎన్నుకోబడిన పలువురు పదాధికారులు ఇంజనీర్స్ సంక్షేమం,అభివృద్ధి , పలు అంశాలపై ప్రసంగించారు.

# జాగృతి విద్యార్థుల ప్రతిభ





కైకలూరు,మేజర్ న్యూస్, లిటిల్ చాంప్స్ ఎడ్యుకేషన్ అకాడమీ హైదరాబాద్, ఏలూరు వారు నిర్వహించిన తెలుగు ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన జాగృతి స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 25 మంది పాల్గొనగా నవ్య శ్రీ స్టేట్ 9 ర్యాంక్ రాగ ఎం.మేఘన స్టేట్ 24 ర్యాంక్ సాధించారు, మిగిలిన వారు 500 లోపు ర్యాంక్ సాధించిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపాల్ పి.జయ కిషోర్ బాబు అభినందించారు.ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఇటువంటి టాలెంట్ టెస్ట్ పరీక్షలు రాసి ప్రతిభను మెరుగు పరుచుకుంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు.విద్యార్థుల పట్ల బాధ్యత తీసుకుని వారికి భరోసాగా ఉంటూ సహకరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్ది దేవస్థానంలో విశేష పూజలు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : గుర్వాయిగూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చక బృందం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. నిత్య అన్నదాన సత్రం నందు సుమారు 2,050 భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.3 గంటల వరకు దేవస్థానంకు వివిధ సేవల రూపేణా రూ.2,29,649లు ఆదాయం వచ్చిందని ఆలయ సహాయ కమిషనర్,కార్యనిర్వాహణ అధికారిణి ఆర్.వి.చందన తెలిపారు.

## మండలంలో 100 శాతం పల్స్ పోలియో పూర్తి



చాట్రాయి,మేజర్ న్యూస్ : మండలంలో పల్స్ పోలియో 100శాతం పూర్తి చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కె విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని 0 నుండి 5 సంవత్సరాల చిన్నారులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో కలిపి మొత్తం 4782 మంది చిన్నారులకి పోలియో చుక్కలు వేసినట్లు ఆమె తెలిపారు. మంగళవారం డ్రాప్ అవుట్స్ కార్యక్రమంలో భాగంగా చాట్రాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి రాజు పరిశీలన జరిపారు. ఇందులో భాగంగా వైద్య,అంగన్వాడీ కార్యకర్తలతో కలిపి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాజు మాట్లాడుతూ మండలంలో 100 శాతం పూర్తి కావడం శుభ పరిణామం అన్నారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేయించటం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపటం అభినందనీ యమన్నారు. మండలంలో సంపూర్ణంగా పూర్తిచేసిన వైద్య ,అంగన్వాడి సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## కాశి విశ్వేశ్వర స్వామి ఆలయంలో

# ‘చిర్రి బాలరాజు’ ప్రత్యేక పూజలు

– చాట్రాతి యుగంధర్ ను సన్మానించిన ‘ఎమ్మెల్యే’

టి.నర్సాపురం,మేజర్ న్యూస్ : శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశి విశ్వేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో మంగళవారం శాసనసభ్యులు బాలరాజు శ్రీ స్వామి వారిని మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అను మోలు శ్రీనివాసరావు, అర్చకులు సాయి రవీంద్ర శర్మ సహకారంతో పూర్ణ కుంభ స్వాగతం పలికి ఆలయ సాంప్రదాయం పద్ధతిలో వారిని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు నివాసం కొరకు ఐదు సెంట్ల ఇళ్ల స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన చాట్రాతి యుగంధర్‌ను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. మండలంలో చాట్రాతి కుటుంబ సభ్యులు ఇప్పటికే చాలా స్థలదాతలుగా నిలిచారని, వారిని, ఆ కుటుంబాన్ని ఎప్పటికీ ఈ గ్రామ ప్రజలు మర్చిపోకూడదని యుగంధర్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, జయ్యవరపు శ్రీరామమూర్తి, బొంతుసత్యనారాయణ,మండంఆదిత్య కుమార్,పిన్నమనేని మధు, కాసునేని వెంకట్రావు, సత్యనారాయణ, పేరంరాంబాబు తోపాటు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ రైతు దినోత్సవం




పాలకొల్లు,మేజర్ న్యూస్: పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు కిసాన్ దివాస్ (జాతీయ రైతు దినోత్సవం) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు ఎందరో అటువంటి వారిలో రైతు బాంధవునిగా పేరుపొందిన (మాజీ ప్రధాని)చౌదరి చరణ్ సింగ్ ఒకరు.ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం కిసాన్ దివాస్‌గా ప్రకటించిందన్నారు.ఈ సందర్భంగా ఆదర్శ రైతును చిలుకూరి శ్రీనివాసును విద్యార్థులందరూ ఘనంగా సత్కరించి చిరు జ్ఞాపకను అందించారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు. మధుసూదన రెడ్డి.రోజా.లీలా కుమారి పాల్గొన్నారు,

# అమలు కానీ సూపర్ సిక్స్ పథకాలు



పాలకొల్లు,మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వానికి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం చేతకాదు కానీ లోకల్ నాన్ లోకల్ అనే విమ ర్శలు చేయడమేవచ్చని వైసీపీ పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాసరావు అన్నారు, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయము నందు పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వైసీపీ నాయకుడు ఉచ్చుల స్టాలిన్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని రెండు సంవత్సరాలు పూర్తయిన నేటికీ కార్యరూపం దాల్చలేదని, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారని ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు, లోకల్ నాన్ లోకల్ అంశాన్ని పదేపదే ప్రస్తావించి ఇన్చార్జి గుడాల గోపి ని విమర్శించేముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ లు నాన్ లోకల్ లో పోటీ చేయలేదని ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో కొత్రపాటి వీరాస్వామి, దేవ రాజేష్, వీర మల్లికార్జునుడు, జో గాడ ఉమామహేశ్వరావు, కెల్లా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా రైతుల దినోత్సవ వేడుకలు



ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా వ్యవసాయ శాఖ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏలూరు ఐఏడీపీ హాల్‌లో రైతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ షేక్ హబీబ్‌షా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దేశానికి వెన్నెముకలని, వారి కష్టాన్ని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అనంతరం జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, లాభాలు పెరుగుతాయని వివరించారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడు కోవడమే లక్ష్యంగా రైతులు రసాయన రహిత సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు.ఈ సందర్భంగా రైతుల హక్కుల కోసం పోరాడిన మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రైతుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని రైతుల దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# ఏజెన్సీలో భగ్గుమన్న భూవివాదం





**– తాహసీల్దార్, ఎస్ఐని అడ్డుకున్న గిరిజనులు**
**– గిరిజన ,గిరిజనేతరుల మధ్య తోపులాట**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో భూ వివాదా లు ఒక్కసారిగా బగ్గుమన్నాయి. గిరిజనులకు గిరిజనేతరులకు మధ్య జరిగిన భూ వివాదం తోపులాటకు దారితీసింది. భూమి మాకు చెందుతుందంటే లేదు మాకు చెందుతుందంటూ ఇరువర్గాల వారు వాగ్వివాదానికి దిగడంతో అది కాస్త తోపులాటకు దారితీసింది. మండలంలోని ఇనుమూరు గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 213,223లో సుమారు 80 ఎకరాల భూమి ఉన్నట్లు చెప్పారు. ఈ భూమిని 1955 సంవత్సరంలో పోలవరంలోని రిజిస్ట్రేషన్ చేయించినట్లు గిరిజనేతర రైతులు యాంర్డప్రగడ సత్యనారాయణ, యాంర్డ ప్రగడ రాంబాబు, ఉదయ భాస్కర్, రాజేంద్రప్రసాద్ లు తెలిపారు. ఈ భూమికి సంబంధించి హైకోర్టు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అన్ని ఆర్డర్లు ఉన్నాయని తెలియజేశారు.

2024 సంవత్సరంలో ప్రొటెక్షన్ ఆర్డర్ ఇచ్చినట్టు చెప్పారు. ఇటీవలే స్థానిక గిరిజనులు తమ భూమి లోకి ప్రవేశించి మొక్కజొన్న, బొబ్బర పంట వేసినట్లు తెలియజేశారు. ఈ భూమి తమకే చెందుతుందని చెప్పిన గిరిజనులు వినిపించుకోకుండా పంటలు వేసినట్లు తెలిపారు. మంగళవారం తాసిల్దార్, ఎస్ఐ ఉమా మహేశ్వర రావు సిబ్బందితో వెళ్లి కోర్టు ఇచ్చిన ఆర్డర్లు ప్రకారం ఆ భూమిని గిరిజనేతరులకు దక్కుతుందని చెప్పారు. దీంతో ఆగ్రహించిన గిరిజనులు భూమి తమకే దక్కుతుందంటూ అధికారులను అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట కొట్లాట జరిగింది. గిరిజన నేతరుల ట్రాక్టర్ టైర్లు గాలి తీశారు.

ఎస్సై ఉమామహేశ్వర రావు గిరిజనులకు ఎదురువెళ్లి అడ్డుకున్నారు. ఈ సంఘటనలో తాసిల్దార్ చలపతిరావుకి, ఎస్సై ఉమామహేశ్వర రావుకి చిన్నపాటి గాయాలైనట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న పోలవరం డిఎస్పి వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలను సముదాయించారు. గిరిజన నేతరులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## మంచినీటి ట్యాంకును శుభ్రపరచాలి



**చాట్రాయి, మేజర్ న్యూస్:** మండలంలోని చిత్తపూరు గ్రామంలో బొడ్డు రాయి వద్ద ఉన్న మంచినీటి ట్యాంకును శుభ్రపరచాలని మండల సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామ కార్యదర్శి తో పాటు అధికారులు స్పందించాలని ఆందోళన చేపట్టారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా వాటర్ ట్యాంక్ నుండి నాచుతోపాటు, క్రిములు,చిన్నపాటి పురుగులుతో కూడిన నీరు వస్తుందని అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ట్యాంకు నుండి కలుషిత నీరు రావడం వలన ప్రజలకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని,వెను వెంటనే బ్లీచింగ్ తో ట్యాంకును శుద్ధి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చాట్ల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో నాణ్యత, పారదర్శకతతో లక్ష్యాలను పూర్తి చేయాలి

పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ : ఉపాధి హామీ పనుల అమలులో నాణ్యత, పారదర్శకతతో పాటు నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, పెద్దాపురం డివిజన్ డెవలప్‌మెంట్ అధికారిణి ఎం.శ్యామల ఆదేశిం చారు. మంగళవారం పెద్దాపురం డిడిఓ కార్యాలయములో డివిజన్ పరిధిలోని ఎపిడి ఎం.భానుప్రకాష్‌తో పాటు ఎపిఓలతో ఉపాధి హామీ పనులు లక్ష్యాలపై సమీక్ష ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పురోగతి చర్చలలో భాగంగా 2023-26లో కార్మిక బడ్జెట్‌కు అనుగుణంగా మాన్‌డేస్ సృష్టి సాధించిన పురోగతి, 2025-26 సంవత్సరానికి గాను చేపట్టనున్న ప్లాంటేషన్ కార్యక్రమాలు, 31 డిశంబర్ 2025 వరకు కార్మిక నివేదికల స్థితిగతులు, టిఎ క్లస్టర్ వారీగా సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ వంటి అంశాలను ఆమె సమీక్షించారు. అదే విధంగా ఈకెవైసి జనరేషన్, 2026-27 సంవత్సరానికి ప్రణాళిక రూపకల్పన, పశువుల షెడ్ల స్థితి, హౌసింగ్‌కు సంబంధించిన 90 మాన్‌డేస్ అమలు, పశువుల తొట్టెలు, సాక్ పిట్స్, ఫారమ్ పండ్స్, సిసి రోడ్లు, సెరీ కల్చర్ వంటి అంశాలపై ఏపిఓలతో ఆమె సమీక్షించారు.

## లక్కవరంలో 25 నుండి 97వ శ్రీ రామ కోటి సప్తా మహోత్సవాలు

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** లక్కవరం గ్రామంలో 97వ శ్రీ రామ కోటి సప్తా మహోత్సవాలు ఈ నెల 25వ తేదీ గురువారం నుండి 31వ తేదీ బుధవారం వరకు ఘనంగా నిర్వహించనున్నామని శ్రీ రామ చంద్ర ప్రార్థన సమాజం కన్వీనర్ తడికమళ్ళ వి.బి.ఎ.ఎస్.ఆర్ గోపాలరావు మీడియాకు తెలిపారు.25వ తేదీ ఉదయం 97వ శ్రీ రామ కోటి సప్తా మహోత్సవ కలశస్థాపన,30న శ్రీ సీత రామ కళ్యాణం, సామూహిక శ్రీ రామా సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు జరుగుతాయని తెలిపారు.ఈసందర్భంగా పలు కార్యక్రమలు ఏర్పాటు చేశామని వివరించారు.ప్రతి రోజు సహస్ర నామ పూజలు, భగవత్ గీత పారాయణం,హనుమాన్ చాలీసా పఠనం జరుగుతున్నాయని తెలిపారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి సమయాల్లో ఏర్పాటు చేశామన్నారు. 30వ తేదీ మంగళ వారం అన్న సమారాధన,జనవరి 1వ తేదీ గురువారం పూర్ణాహుతి కార్యక్రమాలను ఏర్పాటు చేశామని ప్రార్థన సమాజం కన్వీనర్ తడికమళ్ళ గోపాలరావు తెలిపారు.

## రూ.90 వేలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**ఏలూరు, మేజర్ న్యూస్:** వాట్సాప్ లో ఏం పరివాహన్ పేరుతో వచ్చిన మెసేజ్ ను ఓపెన్ చేసిన వెంటనే ఖాతా నుండి 90 వేల రూపాయలు సైబర్ నెరగాళ్లు అపహరించారని వ్యక్తి వన్ టౌన్ పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. ఏలూరు దక్షిణపు వీధికి చెందిన అలా నాగ వెంకట సత్యనారాయణ ఈనెల 17 ఉదయం ఈ మెసేజ్ ను ఓపెన్ చేశాడు. మొదట 1930 కి ఫోన్ చేసి, మంగళవారం ఏలూరు వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

## ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి

**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ఈ నెల 30వ తేది మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం 3.30 నుండి 4 గంటల వరకు మేలుకోలుపు, 4 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఉత్తర ద్వార దర్శనం, సాయంత్రం 6గంటలకు గ్రామ సేవ, శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవస్థానం వరకు ఎదురుకోలు సన్నాహ ఉత్సవం నిర్వహించబడునని దేవస్థాన ఛైర్మన్ జల్లూరి వీర్రాజు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె.జగదీశ్వరరావులు తెలిపారు. దీనిలో భాగంగా రాత్రి 7 గంటల నుండి తాళాబత్తుల సావిత్రిచే కర్ణాటక సంగీత కార్యక్రమం నిర్వహించబడునని, స్పెసిఫిక్ ఎండోమెంట్స్ వంశస్థులు ఆర్థిక సహకారంతో 10 కెజిల పులిహోర ప్రసాద వితరణ చేయబడునని, భక్తులకు ఉచిత దర్శనం, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## 26,27,28 తేదీలలో జాతీయ స్థాయి నృత్యోత్సవాలు,నృత్య పోటీలు




**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు నగరానికి చెందిన ప్రముఖ నృత్య సంస్థ అభినయ నృత్యభారతి 30వ వార్షిక జాతీయ స్థాయి నృత్యోత్సవాలు,నృత్యపోటీలు ప్రభుత్వ భాషా సాంస్క ృతిక శాఖ వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు,కళా సంస్థల సహకారంతో ఈ నెల 26,27,28 తేదీలలో వై.ఏం.హెచ్.ఏ హాల్లో నిర్వహించనున్నట్టు సంస్థ గౌరవ అధ్యక్షులు అంబికా కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షులు మనోహర్ గోపాల్ లునాని,వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య దువ్వి హేమసుందర్,ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు,జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డా.ఎం.బి.ఎస్.వి .ప్రసాద్, అధ్యక్షులు జిల్లా లయన్స్ గవర్నర్ పాపారావు నాయుడు ,కార్యదర్సులు లేళ్ల వెంకటేశ్వరరావు,దువ్వి రామారావు తెలిపారు.ఈ సందర్భంగా సుమారు 10రాష్ట్రాలకు చెందిన యువ నర్తకులకు శివగోపాల్ లునాని, బ్రిజ్ గోపాల్ లునాని స్మారక నృత్య కౌముది అవార్డులు,నాట్య రంగంలో విశేష కృషి చేస్తున్న నాట్యాచార్యులకు భరతకళాప్రపూర్ణ కోరాడ నరసింహారావు మెమోరియల్ న ృత్యతపస్వి అవార్డులు, వివిధ విభాగాలలో సేవలందిస్తున్న సేవా మూర్తులకు లయన్స్ అంతర్జాతీయ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు గ్రహీత డా.యార్లగడ్డ జగన్మోహనారావు మెమోరియల్ సేవాతపస్వి అవార్డులు,రావి పద్మకుమారి స్మారక అభినయ స్త్రీ శక్తి పురస్కారాలు, ఇటీవల రాష్ట్రపతి యువ పురస్కార గ్రహీతలకు డా. అర్ధనారీశ్వరం వెంకట్ మెమోరియల్ అవార్డులు అందించనున్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన చిన్నారి నర్తకులకు శ్రీ కానాల గురుమూర్తి, వెంకట నారాయనమ్మ మెమోరియల్ జాతీయ స్థాయి కూచిపూడి,జానపద,బృంద నృత్య పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు, నగదు బహుమతులు అందించనున్నారు.

మూడు రోజులు ఉదయం 9నుండి సాయంత్రం 9గంటల వరకు నిర్విరామంగా ఉత్సవాలు నిర్వహిస్తారు.డిసెంబర్25వ తేదీ సాయంత్రం తూర్పు వీధి గంగానమ్మ అమ్మవారి జాతరలో దేవస్థానం చైర్మన్ వంకినేని భానుప్రకాశ్ ప్రోత్సాహంతో అభినయ నృత్యభారతి ఆధ్వర్యంలో ప్రత్యేక నృత్యోత్సవం నిర్వహించనున్నారు.కార్యదర్శి నాట్యాచార్య హేమసుందర్ మాట్లాడుతూ గత 29 సంవత్సరాలుగా ఏలూరు నగరంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ న ృత్యోత్సవాలకు ఇచ్చినట్టే ప్రజాప్రతినిధులు, కళాకారులు,కళాభిమానులు, మీడియా ప్రతినిధులు హాజరై ఉత్సవాలను దిగ్విజయం చేయవలసిందిగా కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జనవాణి



– ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వెల్లడి

**టి.నరసాపురం,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక జనవాణి అని, సమస్యల పరిష్కారం కోసమే ఏర్పాటు చేస్తున్నామని శాసనసభ్యులు చిర్రి బాల రాజు అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జనవాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవాణిలో వచ్చిన సమస్యలు పరిష్కరించడంలో పోలవరం నియోజకవర్గం మొదటి స్థానంలో వుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం వైఫల్యాల వలన అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. గ్రామ స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. పేదలకు ఇల్లు,ఇండ్ల స్థలాలు ఇస్తాము అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అధిక సంఖ్యలో రోడ్లు, సిసి రోడ్లు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన తెలిపారు. రానున్న సంవత్సర కాలంలో సమస్యలు అన్నీ పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటం సాయి,శీలం వెంకటేశ్వరరావు, జయ్యవరపు శ్రీరామ్మూర్తి, అడపా నాగరాజు, గడ్డమణుగు రవి కుమార్,మండల అధికారుల తోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడమే లక్ష్యం





– భీమవరం,మార్టేరు,పాలకోడేరు కేంద్రాల్లో ఉత్సాహంగా జరిగిన పోటీలు

– కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సారథ్యం

**భీమవరం,మేజర్ న్యూస్ :** దేశంలోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే సంకల్పంతో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు, నర్సాపురం పార్లమెంటు నియోజకవర్గ వ్యాప్తంగా 'సంసద్ ఖేల్ మహోత్సవ్' క్రీడా పోటీలు మంగళవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు. భీమవరంలో చదరంగం పోటీలు కె.ఎస్ ఫంక్షన్ హాల్‌లో మార్టేరులోని జడ్పీ హైస్కూల్లో మైదానంలో బాస్కెట్ బాల్ పోటీలు, పాలకోడేరు జడ్పీ హైస్కూల్లో మైదానంలో వాలీబాల్, కబడ్డీ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో నర్సాపురం పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. పిట్ యువ ఫర్ వికసిత్ భారత్ అనే నినాదంతో క్రీడాకారుల కేరింతల మధ్య మైదానాలన్నీ కోలాహలంగా మారాయి. ప్రధాని మోదీ పిట్ ఇండియా మిషన్ ద్వారా ఫిట్ యువ ఫర్ వికసిత్ భారత్ అనే నినాదాన్ని నిజం చేస్తూ వీటిని నిర్వహిస్తున్నట్లు, స్థానిక క్రీడాకారులకు జాతీయ స్థాయి వేదికలను కల్పించడమే ఈ మహోత్సవ ఉద్దేశ్యం అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తన క్యాంపు కార్యాలయం ద్వారా విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 25న నిర్వహించే బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా పాల్గొంటారని విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేయనున్నట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు వెల్లడించారు.

# క్రీస్తు బోధనలు అందరికీ ఆచరణీయం






– సెమీ క్రిస్మస్ వేడుకల్లో జడ్‌పి చైర్ పర్సన్ పద్మశ్రీ,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏసుక్రీస్తు అందించిన శాంతి,ప్రేమ, దయ, ఐకమత్యం ప్రతీ ఒక్కరికీ ఆచరణీయమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వారీ నేతృత్వంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా హై టీ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ తొలుత కేక్ కట్ చేసి క్రైస్తవులకు, చిన్నారులకు పంచి పెట్టారు. క్యాండిల్ వెలిగించి క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు. పలువురు చిన్నారులు శాంటాక్లాజ్ వేషధారణలతో అలరించారు. తొలుత బిషప్ లు, ఫాస్టర్లు క్రీస్తు జన్మ విశిష‘త, బోధనలు, క్రిస్మస్ పండుగ గురించి తెలియజేసి, గ్రంథం పఠనం చేశారు. ప్రార్థనలు, గీతాలు ఆలపించారు. అధికారులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మునుపెన్నడూ లేని విధంగా క్రిస్టియన్ సోదరుల అభివృద్ధి,సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. క్రిస్మస్ పండుగతో ప్రతి ఇంటా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ సందరరేగా క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జిల్లా సెట్ వేల్, ఇంచార్జి క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ సహాయ సంచాలకులు కె.యస్.ప్రభాకర రావు, జిల్లా వివిధ శాఖల అధికారులు,ఆర్‌సియం బిషప్ పొలిమేర జయరావు, ఐసియం బిషఫ్ యన్.జె. యస్.డి. రాజు, బెరాక బిషఫ్ డా.కారుపాటి శాంతి సాగర్, మన్నా బిషప్ యం.ఎలీషా రాజు, బీరపోగు యోహాను, యాండ్రి డామినిక్, రాజా అహ్మద్, వివిధ చర్చిల మత పెద్దలు, పాస్టర్లు, పట్టణ ప్రముఖులు, స్థానిక ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# నదిలో జవాన్ శేఖర్ గల్లంతు

– నేడు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించనున్న అధికారులు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామానికి చెందిన సనాయిల శేఖర్ (25) పశ్చిమ బెంగాల్లోని డార్జిలింగ్ సమీపంలో శీతాకాలం శిక్షణలో భాగంగా విధి నిర్వహణలో నదిలో శేఖర్ ప్రమాదవశాత్తు గల్లంతయ్యారని ఆర్మీ అధికారుల నుండి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సుదీర్ఘ రెస్క్యూ ఆపరేషన్ అనంతరంశేఖర్ మృతదేహాన్ని ఆర్మీఅధికారులు గుర్తించినట్లు తెలిసింది. శేఖర్‌కు తల్లి,తండ్రి,సోదరుడు ఉన్నారు. శేఖర్ మరణవార్త తెలియడంతో ఆలమూరులో విషాదఛాయలు అమ్ముకున్నాయి. శేఖర్ మృతదేహాన్ని స్వగ్రామైన ఆలమూరుకు తరలిస్తున్నట్లు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

## వైద్య సిబ్బందిలో జవాబుదారీతనం

# మరింత పెరగాలి

– జిల్లా కలెక్టర్‌తో కలిసి ఆసుపత్రిని తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి

– వైద్య సేవల్లో నిర్లక్ష్యం ఉపేక్షించం

– కఠిన చర్యలు తీసుకుంటాం : సౌరబ్ గౌర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** పేదలకు అందించే వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని ఉపేక్షించబోమని, విధుల పట్ల అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి సౌరబ్ గౌర్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తో కలిసి ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని మంగళవారం రాత్రి సౌరబ్ గౌర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో రోగుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సేవలను గురించి సౌరబ్ గౌర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సౌరబ్ గౌర్ పేదప్రజల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, అందుకు తగినవిధంగా వైద్య సిబ్బందిలో జవాబుదారీతనం పెరగాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రులలో సిసి కెమెరాలు ఉండాలని, రోగులకు సిబ్బంది అందించే సేవలపై వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలపై రోగులు ఫిర్యాదు చేస్తే వెనువెంటనే విచారణ చేసి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ఎక్కడా అపరిశుభ్ర పరిస్థితులు లేకుండా ఉండాలన్నారు. ప్రసూతి, చిన్నపిల్లల వార్డులు, క్యాజువాలిటీ వార్డులను పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలను గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న భోజనం నాణ్యతను అడిగి తెలుగుకున్నారు. ప్రసూతి, లేబర్ వార్డులలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం టాయిలెట్లను పరిశీలించారు. టాయిలెట్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. డ్రగ్ స్టోర్ ను పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జె.అమృతం, ఆసుపత్రిల సేవల సమన్వయాధికారి డా. పాల్ సతీష్, ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆసుపత్రి సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.